# S-27-A

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 10 (గరిష్ఠ మార్కులు : 80) సమయం : 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
2. పార్టు-'బి' ని సమాధాన పత్రానికి జతచేయాలి.
3. ప్రశ్నాపత్రం పార్టు ఎ&బి చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 2.30ని. సమయం ఉంటుంది.

### పార్ట్ - ఎ (60 మార్కులు)

అవగాహన - ప్రతిస్పందన : 24 మార్కులు

1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 8 మా.

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్ప బి
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుగా జెలంగి పై
బడునెలదేటి దాటులకు బండువులై నవసౌరభంబులు
గ్గడువుగ నుల్లసిల్లె ఘనకైరవషండము నిండు వెన్నెలన్

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చియనామకమై నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులిట్లధము మధ్యము నత్తము గొల్చువారికిన్

2. ఈ కింది వాటిలో ఒక పద్యమును పూరించి, భావము రాయండి. 8 మా.

మా సర్దారుడు ................................ సారింపుమీ !

(లేదా)

చిక్కని పాలపై ................................ [illegible]

P.T.O

3. ఈ కింది వాక్యాలను సంఘటన క్రమంలోకి మార్చండి. 4 × 1 = 4 మా.

అ. వైష్ణవ ధనుస్సు నెక్కుపెట్టమని పరశురాముడు సవాలు విసిరాడు.

ఆ. గౌతమాశ్రమంలో కాలుమోపి అహల్యకు శాపవిముక్తి కలిగించమని విశ్వామిత్రుడు రాముని ఆజ్ఞాపించాడు.

ఇ. జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

ఈ. క్షణకాలంలో తాటక నేలపై బడి ప్రాణాలను వదిలింది.

**ఈ క్రింది అపరిచిత పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 1 = 4 మా.**

గంగిగోవుపాలు గరిటెడైనను చాలు
కడివెడైననేమి ఖరము పాలు
భక్తి కలుగుకూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ

ప్రశ్నలు :

4. ఏ పాలు గరిటెడు చాలు ?
5. పట్టెడు ఎటువంటి తిండి కావాలి ?
6. ఖరము అనగా అర్థం ఏమి ?
7. ఈ పద్యం ఏ శతకం లోనిది ?

**వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)**

**ఈ క్రింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. 4 × 3 = 12 మా.**

8. "డా॥ గడియారం వేంకట శేషశాస్త్రి" గారి గురించి రాయండి.
9. "వెన్నెల" పాఠ్యాంశ నేపథ్యం రాయండి.
10. "కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది" అని అనడంలో రచయిత ఉద్దేశ్యం ఏమై ఉంటుందో ఊహించి రాయండి.
11. "విశ్వామిత్రుడు" – పాత్ర స్వభావము రాయండి.

**ఈ క్రింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాలలో జవాబులు రాయండి.** **2 × 5 = 10 మా.**

12. మాతృభావన పాఠం ఆధారంగా 'శివాజీ' వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

**(లేదా)**

ఎఱ్ఱన కవి 'వెన్నెల'ను ఏ విధంగా వర్ణించాడో వివరించండి.

13. అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం, వంచనం పరాభవం – ఈ పదాలను గురించి మీకు తెలిసింది రాయండి.

**(లేదా)**

"అమరావతీ నగర అపురూప శిల్పాలు" – అనడంలోని ఔచిత్యాన్ని వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నకు తగిన జవాబు రాయండి.** **1 × 4 = 4 మా.**

14. శ్రీరాముడి శివధనుస్సు విరిచిన విధానాన్ని తెల్పండి.

**(లేదా)**

వాల్మీకి రామాయణ రచనకు పూనుకోవడానికి ప్రేరేపించిన పరిస్థితులు రాయండి.

**ఈ క్రింది వాటిలో ప్రతి విభాగము నుండి ఒక దానికి సరియైన జవాబులు రాయండి.** **2 × 5 = 10 మా.**

15. మొక్కలు నాటాల్సిన అవసరాన్ని అందరికీ తెలిసే విధంగా ఒక "కరపత్రం" రాయండి.

**(లేదా)**

దసరా సెలవులకు మీ ఊరు రమ్మని కోరుతూ మిత్రునకు లేఖ రాయండి.

16. "మరుగుదొడ్లు – ఆవశ్యకత" గురించి ఒక వ్యాసం రాయండి.

**(లేదా)**

"దోమలపై దండయాత్ర" – గురించి, 'రాము-సోము' అనే మిత్రుల సంభాషణ రాయండి.

Regd. No. [ ] **S-27-B** Marks : [ ]

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 10వ తరగతి (గరిష్ఠ మార్కులు : 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 7 | 8 - 16 | 17 - 36 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : ........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు :** **20 × 1 = 20 మార్కులు**

గీతగీసిన పదానికి సరియైన సమాధానాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.

17. ఎంతటి కష్టంలోనైనా <u>**తాలిమి**</u> ని వదలకూడదు. ( )
(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)
అ) సంతోషం ఆ) కోపం ఇ) ఓర్పు ఈ) బంధుత్వం

18. గరుత్మంతుడు <u>**అమృతం**</u> తెచ్చి సోదరులకు ఇచ్చాడు. ( )
(గీతగీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)
అ) సుధ, నీరు, పాలు ఆ) గాలి, నీరు, నిప్పు
ఇ) సూది, దారం, నీరు ఈ) పాలు, పండు, నీరు

19. అమావాస్య నాటి <u>**తమస్సు**</u> భయం కలిగిస్తుంది. ( )
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి)
అ) వెన్నెల, వెలుగు ఆ) చీకటి, భయం
ఇ) అంధకారం, చీకటి ఈ) అంధకారం, వెలుగు

P.T.O

20. చదువుకున్న వ్యక్తికి మంచి గౌరవం లభిస్తుంది. (గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)

అ) గర్వం ఆ) గరువం ఇ) గారవం ఈ) గరవం ( )

21. ఈశ్వరుడు అన్ని ప్రాణులను సమానంగా చూస్తాడు. (గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)

అ) ఈర్ష్య కలవాడు ఆ) ఐశ్వర్యం హరించేవాడు ( )

ఇ) స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు ఈ) ఐశ్వర్యం పొందేవాడు

22. రాణ్మణి యుద్ధంలో భంగపడదు. (గీతగీసిన పదానికి సంధిపేరు రాయండి) ( )

అ) అత్వసంధి ఆ) జస్త్వసంధి ఇ) అనునాసిక సంధి ఈ) గుణసంధి

23. నలుదెసలు విస్తరించిన పంటలతో మావూరు ఖ్యాతి గాంచినది. ( )

(గీతగీసిన పదానికి సమాసం పేరు రాయండి)

అ) ద్వంద్వ ఆ) బహుప్రీహి ఇ) ద్విగు ఈ) రూపక

24. మహేశ ...... ఇది ఏ గణం ? ( )

అ) రగణం ఆ) మగణం ఇ) సగణం ఈ) జగణం

25. "మకరంద బిందు బృంద రసస్యందన సుందరమగు మాతృభాషయే" (ఏ అలంకారం)

అ) వృత్యానుప్రాస ఆ) యమకం ( )

ఇ) అంత్యానుప్రాస ఈ) ఉపమ

26. ఉపమాన ఉపమేయములకు భేదము లేనట్లు చెప్పినచో ఏ అలంకారం అంటారు. ( )

అ) ఉపమ ఆ) ఉత్ప్రేక్ష ఇ) రూపక ఈ) అర్థాంతరన్యాస

27. ధనమును బాసిన క్షణముననే లాతివాడగును. (ఆధునిక వచనము) ( )

అ) ధనము పాచిపోయిన ఆహారము వంటిది

ఆ) ధనము నశించిన వెంటనే భిక్షగాడు అవుతాడు.

ఇ) ధనాన్ని కోల్పోయిన వెంటనే పరాయివాడగుతాడు.

ఈ) సంపద పోగొట్టుకొనినవాడు అన్యుడు అగును.

28. జానపదుడు జాబు రాశాడు. (కర్మణి వాక్యం గుర్తించండి) ( )

అ) జానపదుని చేత జాబు రాయబడెను.

ఆ) జానపదుడు జాబు రాశాడు.

ఇ) జాబును జానపదుడు రాస్తాడు.

ఈ) జానపదుడు జాబు రాయగలడు.

29. "స్వాతంత్ర్యం నా జన్మహక్కు" అని తిలక్ ఎలుగెత్తి చాటాడు. ( )
(పరోక్ష కథనంలోకి మార్చుట)
అ) స్వాతంత్ర్యం తన జన్మహక్కని తిలక్ ఎలుగెత్తి చాటాడు.
ఆ) స్వాతంత్ర్యం జన్మహక్కని ఎలుగెత్తి చాటింది తిలక్.
ఇ) స్వాతంత్ర్యం నా జన్మహక్కని తిలక్ ఎలుగెత్తి చెప్పాడు.
ఈ) స్వాతంత్ర్యం మా జన్మహక్కని తిలక్ ఎలుగెత్తి చాటాడు.

30. ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి కానీ పంటలు పండలేదు. (ఏ వాక్యము) ( )
అ) సంశ్లిష్ట ఆ) వ్యతిరేక ఇ) సంయుక్త ఈ) సామాన్య

31. పల్లెటూళ్ళని నిర్లక్ష్యం చేయవద్దు (ఇది ఏ విధమైన వాక్యం ?) ( )
అ) ప్రశ్నార్థకం ఆ) విధ్యర్థకం ఇ) సామర్థ్యార్థకం ఈ) సందేహార్థకం

32. వర్తమాన కాల అసమాపక క్రియ ( )
అ) చేదర్థకం ఆ) క్త్వార్థం ఇ) అప్యర్థకం ఈ) శత్రర్థకం

33. కడుపులు మాడ్చుకొను (సొంతవాక్యం రాయండి)
..............................................................................................................
..............................................................................................................

34. ధన్యుడు (సొంతవాక్యం రాయండి)
..............................................................................................................
..............................................................................................................

35. పురిటిలోనే సంధి కొట్టడం (జాతీయం - వివరించండి)
..............................................................................................................
..............................................................................................................

36. చెల్లాచెదరు (జాతీయం వివరించండి)
..............................................................................................................
..............................................................................................................